# కేటీఆర్, కవితలకు కౌంట్‌డౌన్

**మరో లేఖ విడుదల చేసిన సుఖేశ్**







8లో


వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 147 శుక్రవారం | 08 డిసెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5


**ప్రధాన రహదారుల్లో పేరుకుపోతున్న చెత్తా, చెదారం**

**కాలనీలు మరీ అధ్వానం**

**చేతులెత్తేస్తున్న శానిటేషన్ సిబ్బంది**

**పర్యవేక్షణలేక పరేషాన్**

# స్మార్ట్ సిటీ.. కన్నీరు పెడుతోంది





వివరాలు 2లో..

నగర ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో అనేక ప్రాంతాలు కంపుకొడుతున్నాయి. ఎక్కడ చూసినా చెత్తా, చెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కాలనీలే కాదు ప్రధాన రహదారుల్లోనూ చెత్తను తొలగించే దిక్కులేకుండా పోయింది. జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలు మరీ అధ్వాహ్నంగా మారాయి. నగరంలో మురుగు కాలువలను శుభ్రం చేసేవారే కరువయ్యారు. దీంతో నెలల తరబడి ఎక్కడికక్కడ కాలువలు జామ్ కావడంతో మురుగునీరు రోడ్డెక్కుతోంది. గ్రేటర్ పరిధిలో వందలాది మంది సానిటేషన్ సిబ్బంది ఉన్నా వారు ఎక్కడ పనులు చేస్తున్నారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. పర్యవేక్షించాల్సిన జవాన్లు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు విమర్శలున్నాయి. జాతీయ స్థాయిలో పరిశీలన బృందాలు వచ్చినప్పుడు అప్రమత్తమవుతున్న బల్దియా అధికారులు కొన్ని ప్రాంతాల్లో గ్యాంగ్ వర్క్ చేయించి ఆ ప్రాంతాల్లోనే పర్యటనను నిర్వహిస్తూ నగరం సుందరవనంలా ఉందంటూ కితాబులందుకుంటున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు.

- వరంగల్ వాయిస్, వరంగల్

# మెటర్నిటీ హాస్పిటల్‌లో అగ్నిప్రమాదం

**ఎగిసిపడిన మంటలు, షార్ట్ సర్క్యూటే కారణం**



2లో



8లో..

# ఎన్నికలు విజయవంతం చేశాం..

**హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**ఎలక్షన్ సక్సెస్ మీట్‌లో ప్రశంసలు**



2లో

# ప్రజా తీర్పును గౌరవిస్తా..

**ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా..**

**హనుమకొండను ఆదర్శంగా తీర్చిదిద్దా**

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్**

# స్మార్ట్ సిటీ.. కన్నీరుపెడుతోంది

**ప్రధాన రహదారుల్లో పేరుకుపోతున్న చెత్తా, చెదారం**

**కాలనీలు మరీ అధ్వానం**

**చేతులెత్తేస్తున్న శానిటేషన్ సిబ్బంది**

**పర్యవేక్షణలేక పరేషాన్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగరం మురికి కూపంగా మారింది. ఎక్కడ చూసినా చెత్తా, చెదారమే దర్శనమిస్తోంది. మురుగు కాలువలు వ్యర్థాలతో నిండుకున్నాయి. దీంతో మురుగు నీరు ప్రవహించే మార్గం లేక ఆ నీరు రోడ్డెక్కుతోంది. దీంతో ఆయా ప్రాంతాలు దుర్గంధానికి నిలయాలుగా మారుతున్నారు. జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ముక్కుపుటాలదురుతున్నాయి. ఇదే ప్రాంతంలో టిఫిన్ సెంటర్లు, హెూటల్లు ఎక్కవగా ఉండడంతో అపరిశుభ్ర వాతావరణంలోనే ఆకలి తీర్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అటువైపు ప్రయాణించేవారు ముక్కులు మూసుకునే పరిస్థితి నెలకొంది.





## ఉత్తుత్తి కార్మికులు..

శానిటేషన్ కార్మికులుగా విధుల్లో చేరిన కొంతమంది ఉన్నతాధికారులకు తృణమో, ఫణమో సమర్పించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలో తిష్ఠవేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వీరికి పనీ, పాట ఏముండదన్న విమర్శలున్నాయి. ప్రతిరోజు కార్యాలయానికి వచ్చి పిచ్చాపాటి పెట్టి మధ్యాహ్యం ఇంటికి పోవడం మినహా వీరు చేసేది ఏమి ఉండదు. ఇలాంటి వారు 20నుంచి 30 మంది వరకు ఉన్నప్పటికీ అధికారులు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. కేవలం కౌన్సిల్ సమావేశం రోజు మాత్రమే కనిపించే వీరికి బల్దియాలోని పెద్దల అండదండలు మెండుగా ఉన్నాయన్న ప్రచారం సాగుతోంది. పిచ్చాపాటిగా కార్యాలయానికి వచ్చిపోయే మహిళా బల్దియా కార్మికులకు టెంచన్ గా అందరితోపాటు జీతాలు బ్యాంక్ అకౌంటులో పడడానికి ఉన్నతాధికారులే కారణమంటున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాల్సిన వారే వారికి వంతపాడుతున్నట్లు సమాచారం.

## పర్యవేక్షణ అంతంతమాత్రమే..

మహా నగర పాలక సంస్థ పరిధిలో మందలాదిమంది శానిటేషన్ సిబ్బంది ఉన్నప్పటికీ వారిపై పర్యవేక్షణ లేక ప్రధాన ప్రాంతాలతోపాటు కాలనీలు కంపుకొడుతున్నాయి. శానిటేషన్ కార్మికుల విధులను పర్యవేక్షించేందుకు జవాన్లు, వారిపై సానిటేషన్ ఇన్ స్పెక్టర్ పర్యవేక్షణ ఉంటుంది. వీరందరి పనితనాన్ని బల్దియా ఆరోగ్య అధికారి పర్యవేక్షించాల్సి ఉంటుంది. కాని ఎవరికి వారు తమకెందుకులే అనుకోవడంతో నగరం మురికి కూపంగా మారింది. కనీసం ప్రధాన రహదారుల్లో పేరుకుపోయిన చెత్తను తీసేవారుకూడా కరువు కావడంపై నగర ప్రజలు భగ్గుమంటున్నారు. బల్దియా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడమే కింది స్థాయి శానిటేషన్ సిబ్బందికి కలిసి వస్తోంది. ప్రతి నెల వారినుంచి కొంత మొత్తంలో వసూలు చేస్తూ బయోమెట్రిక్ వేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అదే మరి కొందరు శానిటేషన్ కార్మికులు అధికారుల ఇండ్లలో పనులు చేస్తున్నట్లు పుకార్లు వస్తున్నాయి.

## మౌనం వెనుక మతలబేంటి..

నగరం మురికి కూపంగా మారుతున్నా, బల్దియా కార్యాలయంలో 20నుంచి 30మంది మహిళా కార్మికులు పిచ్చాపాటిగా వచ్చిపోతున్నా చర్యలు తీసుకోవాల్సిన కమిషనర్, మేయర్ మౌనంగా ఉండడం వెనుక ఉన్న మతలబేంటని నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లేని కార్మికులను ఉన్నట్లుగా చూపుతూ అందరూ పర్సంటేజీల వారీగా పంచుకుంటున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ సీరియస్ గా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కన్నీరు పెడుతున్న స్మార్ట్ సిటీని ఓదార్చాలని వేడుకుంటున్నారు.

# ప్రజా తీర్పును గౌరవిస్తా..

**ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా..**

**హనుమకొండను ఆదర్శంగా తీర్చిదిద్దా**

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పదేళ్ల పాలనలో నిస్వార్థంగా, నిజాయితీగా, నిబద్ధతతో అనేక అభివృద్ధి పనులు చేశానని బీఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రజా తీర్పును గౌరవిస్తానన్నారు. తన వెన్నంటి నిలిచిన ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005లో ఉద్యమ నేత కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, అప్పటి పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ ప్రోద్భలంతో టీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ వరకు ఏ పని అప్పజెప్పినా బాధ్యతాయుతంగా చేశానన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెండింగ్ లో ఉన్నటువంటి అనేక పనులను పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం ఉన్నత పదవులు ఇచ్చినప్పటికీ ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికే పెద్దపీట వేశానన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారపక్షంలో ఉన్నప్పుడు నాయకులను గౌరవిస్తూ పనులు చేయించామన్నారు.



గుడిసె వాసుల కోసం వామపక్షాలతో కలిసి పోరాడామన్నారు. నగరాభివృద్దే ధ్యేయంగా పెట్టుకొని నిస్వార్థంగా, నిజాయితీగా, నిబద్ధతతో పనిచేశానన్నారు. మున్సిపల్, టూరిజం, ఆర్ అండ్ బి, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, రెవెన్యూ ఇలా అనేక శాఖలనుంచి వేల కోట్లు తీసుకొచ్చి హనుమకొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేశానన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నా గెలుపు కోసం కృషి చేసినటువంటి కార్యకర్తలు, బూతు కెప్టెన్లు, హౌస్ కెప్టెన్లకు, డివిజన్ అధ్యక్షులకు, ఇన్చార్జిలకు, కార్పొరేటర్లకు, ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితోపాటు ఎమ్మెల్యేలుగా గెలిచిన వారందరికీ వినయ్ భాస్కర్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు, సుందర్ రాజు యాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెటర్నిటీ హాస్పిటల్లో అగ్నిప్రమాదం

**ఎగిసిపడిన మంటలు**

**షార్ట్ సర్క్యూటే కారణం**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం 10.40గంటలకు అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. దీంతో సిబ్బంది, రోగులు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మంటలను ఆర్పివేశారు. అయితే మెటర్నిటీ హాస్పిటల్ లోని స్టోర్ రూంలో జరిగిన షార్ట్ సర్క్యూట్ తోనే అగ్ని ప్రమాదం సంభవించి ఉంటుందని అగ్నిమాపక సిబ్బంది ప్రాథమికంగా అంచనా వేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో సుమారు రెండు లక్షల విలువచేసే ఆస్తి నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఫైర్ ఆఫీసర్ కె.జయపాల్ రెడ్డి, లీడింగ్ ఫైర్ మెన్ బి.సుధాకర్ రెడ్డి, ఫైర్ మ్యాన్ ఎ.రవీందర్ రెడ్డి, ఎం.రాజేందర్, పి.శ్రీధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







## పద్మాక్షి సిద్దేశ్వరుడికి అన్న పూజ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కార్తీక మాసం శుక్రవారం ఏకాదశి తిథి సందర్భంగా పద్మాక్షి సిద్దేశ్వరుడికి అర్చకులు అన్న పూజ మహా బిల్వాలతో బిల్వార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బెల్లం కార్తీక్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఢిల్లీలోని డీడీ మైదానంలో జరుగుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 69వ జాతీయ మహాసభలలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన బెల్లం కార్తీక్ ను నియమించారు. గతంలో విరు వరంగల్ మహానగర సంయుక్త కార్యదర్శిగా, ఉమ్మడి వరంగల్ సోషల్ మీడియాలో కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం వారు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించిన రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే జీఎస్ఆర్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును శుక్రవారం హనుమకొండలోని తన నివాస గృహంలో శాయంపేట కాంగ్రెస్ మండల పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి, బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఉద్దేశించి జీఎస్ఆర్ మాట్లాడుతూ నా గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, అధికార ప్రతినిధి చిందం రవి, మండల ఉపాధ్యక్షులు మారెపల్లి క్రాంతి, ఐఎన్ టీయూసీ మండల అధ్యక్షుడు మారేపల్లి రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవిపాల్, వరదరాజు, వైనాల కుమారస్వామి, ఎండీ వలీ హైదర్, జి.రమణయ్య, మారేపల్లి రవీందర్, మాదిరెడ్డి ప్రపంచరెడ్డి, మునిసి రమేష్, యూత్ అధ్యక్షుడు సాదు నాగరాజు, భగీ రవి, చిట్టి రెడ్డి జంగారెడ్డి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, భాషని మార్కండేయ, అలీ శంకర్ తదితరులు ఉన్నారు.

# మెట్టుగుట్టపై సామూహిక సత్యనారాయణ వ్రతం

**వరంగల్ వాయిస్, మడికొండ :** ఓరుగల్లు మహా నగరంలో అతి ప్రాచీనమై, దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానాలలో శుక్రవారం ఉదయం సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం భక్తులచే అభిషేకాలు జరిపించారు. రామాలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారికి ప్రత్యేక అర్చనలు చేశారు. సాయంకాలం





సూర్యాస్తమయం అనంతరం స్వామి వార్లకు ఆకాశ దీపోత్సవం నిర్వహించి, ప్రదోషకాల రుద్రాభిషేకం చేసి, విశేషంగా అలంకరణ చేసి నీరాజన మంత్ర పుష్పాలు, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి కే.శేషు భారతి, అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దళిత మహిళను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**వరంగల్ వాయిస్, కాజీపేట :** దళిత మహిళను దారుణంగా హత్య చేసిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిలువేరు విజయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో సిలువేరు విజయ్ భాస్కర్ మాట్లాడుతూ నల్లగొండ మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన వల్లందాసు మంజుల (35)దళిత వివాహిత మహిళను అత్యంత దారుణంగా చున్నీతో ఉరిబెట్టి, రాళ్లతో కొట్టి చంపిన వాజిద్ మరికొంతమంది నిందితులను కఠినంగా శిక్షించాలని అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిలువేరు విజయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. దళిత మహిళలపై అత్యంత దారుణ సంఘటనలు జరుగుతున్నాయని, నిందితులు ఏధేచ్ఛగా తిరుగుతున్నారని, ప్రభుత్వాలు కఠినమైన శిక్షలు విధించాలని దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితులపైన హత్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, మంజుల కుటుంబానికి రూ.50లక్షల పరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, 3ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక డీపీఎస్ సమగ్రంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూశపాక శ్రీనివాస్, సదరం మహేష్, నర్మెట్ట వేణు, కటుకూరి శ్రీనివాస్, కలకోటి శ్రీనివాస్, పాకల చంద్రశేకర్, మల్లేష్, రాజ్ కుమార్, జానీ, తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామికి మొక్కులు చెల్లించిన మంజుల రెడ్డి



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలోని ఉత్తర తెలంగాణ ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి కొత్త కొండ ఆలయంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకురాలు కర్ణ కంటి మంజులా రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణలో గత పదేళ్లుగా దొరల పాలనలో పేద, బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, ఈ సందర్భంగా ఆమె అన్నారు. పొన్నం ప్రభాకర్ కు మంత్రి పదవి ఇవ్వడంతో 101టెంకాయలతో మొక్కులు చెల్లించుకోవడం జరిగిందన్నారు. హుస్నాబాద్ ప్రజలంతా ఉద్యమకారుడికే పట్టం కట్టారని, హుస్నాబాద్ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పొన్నం గెలుపులో తోడున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మంజుల యువసేన సేవలు ఎల్లప్పుడూ కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలిపారు.

# తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### కలెక్టర్ ఆఫీస్ ముందు ఏఐకేఎంఎస్ ధర్నా

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గత మూడు రోజుల క్రితం, వచ్చిన మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పడిన వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని, తడిసిన దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు కొద్దిసేపు ధర్నా నిర్వహించిన అనంతరం సంఘం అధ్యక్షుడు ఆబర్ల రాజన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి ప్రతాపరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజులు మాట్లాడారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను వల్ల రైతులు, కౌలు రైతులు భారీగా నష్టపోయారని సంఘం నాయకులు అన్నారు. జిల్లాలోని మెజారిటీ మండలాల్లో లక్ష 50వేలకు పైగా వరి పంటను రైతులు నష్టపోయారని, అలాగే దాదాపు 40వేల ఎకరాలు పత్తి పంట, పసుపు, మిర్చి పంటలు, కూరగాయ తోటలు కూడా నష్టపోయారని వారన్నారు. గత మార్చి ఏప్రిల్ నెలలో కూడా రైతులు భారీగా పంట నష్టం పోయారని అయితే గత ప్రభుత్వం, పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించడంలో



పక్షపాత వైఖరి అవలంబించిందని అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు వాళ్లకు అనుకూలమైన వారికి మాత్రమే పంట నష్టం ఇచ్చారన్నారు. వ్యవసాయ అధికారులు అండదండల తోనే ఇది జరిగిందని, ఇప్పుడు అలా జరగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. అలాగే తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఏవో శ్రీకాంత్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న అప్పారావు, రైతులు భాషపాక అశోక్, ఇనుముల కృష్ణ, గండ్రతి హరిబాబు, ఎండీ అక్బర్, అమర్, సుద్దాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
శుక్రవారం 08, డిసెంబర్ 2023
www.warangalvoice.net

# కాంగ్రెస్‌ను విమర్శిస్తే పుట్టగతులు ఉండవు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ, ప్రస్తుత స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే పుట్టగతులు ఉండవని, ఏ పార్టీ అధికారం ఉంటే అందులో ఉండే అవకాశవాది శ్రీహరి అని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ జడ్పీటీసీ సభ్యుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, యాదవ్ రెడ్డి అన్నారు. కేంద్రంలో ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్ కౌంటర్ లో సృష్టికర్త దళిత ద్రోహి కడియం శ్రీహరి నమ్మిన వాళ్లను మోసం చేయడంలో దిట్ట అని అన్నారు. దళిత ముద్దుబిడ్డ తాటికొండ రాజయ్యను పదవీ నుంచి తీసేసిన ఏకైక వ్యక్తి కడియం అని వారు ఆరోపించారు. పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ ను ఆదరించడం వల్ల అధికారంలోకి వచ్చిందని, 64సీట్లతో మెజార్టీలో ఉన్న కాంగ్రెస్ ను విమర్శించే సత్తా ఎవరికి లేదన్నారు. మీకు కేవలం 36సీట్లు వచ్చాయని వారు తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరికి దమ్ముంటే స్థానిక సంస్థ ఎన్నికలతో పాటు ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. దళిత బంధు, బీసీ బంధుల పేరిట రూ.30కోట్ల కుంభకోణం చేసిన మీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యను జైలుకు పంపడం ఖాయమన్నారు. అయ్యా కడియం శ్రీహరి మీ తీరు మారకపోతే ప్రజలు గుణపాఠం చెప్తారని వారు హెచ్చరించారు. నేను కడిగిన బంగారం అంటూ పేద ప్రజలను మోసం చేస్తున్న మీరు ఇప్పటికైనా ప్రవర్తన మార్చుకోవాలన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ నిరంతరం అందుబాటులో ఉంటామని కాంగ్రెస్ పార్టీకి 94,000 ఓట్లు వేసిన ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, రచ్చ సోమనాథ్, భిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ హంట్ ఎగ్జామ్‌ను బహిష్కరించాలి

### ఏఐఎస్‌బీ రాష్ట్ర నాయకుడు హకీమ్ నవీద్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈనెల 17న వీఎంసీకళాశాల యజమాన్యం నిర్వహిస్తున్న టాలెంట్ హంట్ ఎగ్జామ్ ను విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు బహిష్కరించాలని ఏఐఎస్‌బీ రాష్ట్ర నాయకుడు హకీమ్ నవీద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఎంసీ పేరుతో హనుమకొండ నగరంలో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థ విద్యార్థులకు స్కాలర్షిప్ ల ఆశ చూపిస్తూ టాలెంట్ హంట్ ఎగ్జామ్ ని నిర్వహిస్తూ విద్యార్థులకు వీఎంసీ యాజమాన్యం మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్ష రాయాల్సి ఉన్నపదో తరగతి విద్యార్థులకు తమ సంస్థ ద్వారా పరీక్ష నిర్వహించి ముందస్తుగా ఇంటర్మీడియేట్ అడ్మిషన్ల ప్రక్రియ చేసుకుంటుందని అయన మండిపడ్డారు. పదో తరగతి పరీక్ష రాయనటువంటి విద్యార్థులకు ముందస్తుగా టాలెంట్ హంట్ పేరుతో స్కాలర్షిప్ పరీక్షలు నిర్వహించి అనధికారికంగా ఇంటర్మీడియట్ అడ్మిషన్ చేసుకోవడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం కాబట్టి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఇలాంటి కార్పొరేట్ విద్యాసంస్థ మాయమాటల్లో పడకుండా జాగ్రత్త వహించాలని, వీఎంసీ యాజమాన్యం నిర్వహిస్తున్న పరీక్షను బహిష్కరించాల్సిందిగా విద్యార్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా టాలెంట్ హంట్ పరీక్షలు నిర్వహిస్తూ ముందస్తు అడ్మిషన్లు చేసుకుంటున్నా వీఎంసీ యాజమాన్యంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

## నాయినికి మంత్రి వర్గంలో చోటు కల్పించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన వ్యక్తి అని తెలిపారు. హైదరాబాద్ మహానగరం తర్వాత ప్రసిద్ధి పొందిన మరో అతిపెద్ద నగరమైన వరంగల్ నగరానికి క్యాబినెట్ లో సముచిత స్థానం కల్పించాలంటే నాయిని రాజేందర్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వరుసగా నాలుగు సార్లు గెలిచిన వ్యక్తిపై మొదటి అవకాశంలోనే అఖండ మెజార్టీతో గెలిచి పార్టీ ప్రతిష్టను మరింత పెరిగేలా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అత్యధిక సంవత్సరాలు జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ పార్టీకి ఎన్నో సేవలు అందించిన వ్యక్తి నాయిని రాజేందర్ రెడ్డి అని తెలిపారు. స్థానికంగా ఉండే ప్రజలలో మూడు తరాల వ్యక్తులతో సత్సంబంధాలు, ఈ ప్రాంతంపై పలు సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి ఆయన అని అన్నారు. దీనిని పరిగణలకి తీసుకొని రాష్ట్ర క్యాబినెట్ లో అవకాశం కల్పించాలని కోరారు.

## మంత్రి కొండా సురేఖను సన్మానించిన మీసాల ప్రకాష్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొండా సురేఖను శుక్రవారం టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ శాలువాతో సన్మానించి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుల్లపల్లి రామకృష్ణ నాయక్, గౌతం, న్యాయవాది గుల్లపల్లి హరికృష్ణ, అభిలాష్, చంద్రమౌళి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గం నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవూరి ప్రకాష్ రెడ్డిని శుక్రవారం నడికూడ మండల కాంగ్రెస్ నాయకులు హనుమకొండలో ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్‌కు ఎమ్మెల్యేగా గెలిచినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మల్హాల్ రావు, యూత్ అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, రావుల సురేష్, మహిళా అధ్యక్షురాలు భోగం కమల, సదానందం, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మకు మొక్కు చెల్లించిన శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కొండా సురేఖకు మంత్రి పదవి ఇచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలని, కొండా సురేఖ భారీ మెజార్టీతో గెలిచి మంత్రి పదవి రావాలని గత నెలలో వరంగల్ నగరంలోని ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని, ఇప్పుడు నెరవేరిందన్నారు. దీంతో శుక్రవారం అమ్మవారికి 101 కొబ్బరికాయలతో మొక్కు చెల్లించుకున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్ శ్రీనివాస్ తెలిపారు. గతంలో కూడా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ముత్యాలమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించగా అమ్మవారి అనుగ్రహంతో ఆయన ముఖ్యమంత్రి అయ్యారని, అందుకు

## బ్యాంకులో రక్తదాన శిబిరం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్ హనుమకొండ పరివర్తన్ లో భాగంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో తలసీమియా బాధితుల కోసం శుక్రవారం బ్యాంకులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్త దాన శిబిరాన్ని రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా బొమ్మినేని పాపిరెడ్డి రావు మాట్లాడుతూ తలసీమియా బాధితులను కాపాడేందుకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందించారు. ఇలాగే ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్ ఎస్ఎల్ఐ క్లస్టర్ హెడ్ రాజనర్సయ్య, మేనేజర్ తోట చిన్న, తోట వెంకటేశ్వర్లు, కర్రి శివ, డాక్టర్ టి.మదన్ మోహన్ రావు, బ్యాంక్ ఉద్యోగులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత ప్రయాణాన్ని కల్పించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు దివ్యాంగ సామాజిక వేదిక వ్యవస్థాపకుడు, దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బిల్లా మహేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మానిఫెస్ట్ లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో దివ్యాంగుల హక్కుల చట్టం-2016 ను పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటి వరకు దివ్యాంగులకు పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ లలో యాభై శాతం రాయితీ అమలు అవుతున్నదని, దాని స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం 9 నుంచి బాలికలకు, మహిళలకు, ట్రాన్స్ జెండర్ కు ఉచిత ప్రయాణానికి ఎలాగైతే అవకాశం కల్పిస్తున్నారో దివ్యాంగులందరికీ కూడా ఆ అవకాశాన్ని తప్పకుండా పరిశీలించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే జీఎస్ఆర్‌ను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని గట్టకానిపర్తికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు శుక్రవారం భూపాలపల్లి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ శాయంపేట మండల ప్రధాన కార్యదర్శి వైనాల కుమారస్వామి, గట్లకానిపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, గ్రామ నాయకులు వైనాల సంతోష్ బాబు, చిలుక గోపి, బొమ్మకంటి కుమారస్వామి, పూజారి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** దోమల నివారణకు 40వ డివిజన్ లోని నానా మీయ తోట కరీమాబాద్ ప్రాంతాల్లో మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఫాగింగ్ చేయించడం జరిగిందని డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. డివిజన్ లో దోమల బెడద వలన ప్రజలు హాస్పిటల్ పాలవుతున్నారని, త్వరలోనే డివిజన్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరుపల్ల గౌతమ్, వంగర సురేష్, అన్న రాజులు ఉన్నారు.

## పాగాల కుటుంబానికి కడియం పరామర్శ



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి కుటుంబ సభ్యులను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం పరామర్శించారు. ఇటీవల పాగాల సంపత్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. స్వర్గీయ పాగాల సంపత్ రెడ్డి కుటుంబ సభ్యులను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేకడియం శ్రీహరి పరామర్శించడంతో పాటు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## రేపు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** రేపు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు తెలంగాణనిచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజును పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలలో భాగంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో మధ్యాహ్నం 1:30 గంటలకు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేయడంతో పాటు మహిళల ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి సింగపురం ఇందిర పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాలు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, నాయకురాలు, నియోజకవర్గస్థాయి ప్రజలు, పాత్రికేయ మిత్రులు, ఎలక్ట్రాన్ మీడియా వారు పాల్గొనాలని వారు కోరారు.

## ప్రకాష్ అంబేద్కర్‌ను కలిసిన ఇందిర



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ ను శుక్రవారం వారి స్వగృహంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి సింగపురం ఇందిర మర్యాదపూర్వకంగా కలిశారు.

# మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి



### అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా చేస్తూ జీవో జారీ

**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ స్వస్థలమైన అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడంతో శుక్రవారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పర్యటించారు. ముందుగా అక్కంపేట గ్రామంలోని ప్రొఫెసర్ జయశంకర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటిస్తూ ఇచ్చిన జీవో కాపీని గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ గతంలో రచ్చబండ కార్యక్రమంలో అక్కంపేట గ్రామానికి వచ్చిన రేవంత్ రెడ్డి తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతంగా ఉండడం చూసి మేము అధికారంలోకి రాగానే అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారని తెలిపారు. ఇటీవల పరకాలలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో తాను కూడా అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామం చేయాలని కోరడం జరిగినదని అన్నారు. రేవంత్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రకటించగానే తాను అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామం చేయాలని సీఎంకు గుర్తు చేయడం జరిగిందని, సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం, వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి జీవో జారీ చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఇది స్ఫూర్తితో రాబోయే రోజుల్లో పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాను కృషి చేస్తానని, ప్రొఫెసర్ జయశంకర్ ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి ఆకాంక్షించారు.



## కన్యకా పరమేశ్వరాలయంలో గోపూజ



**వరంగల్ వాయిస్, రఘునాథ్‌పల్లి :** స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం గోపూజ నిర్వహించారు. ఈ గోపూజ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య, మహిళా కౌన్సిలర్లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం ఉసిర చెట్టు కింద సామూహిక భోజనాలు చేశారు. సాయంత్రం ఐదు గంటలకు కుంకుమ పూజ, ఆకాశదీపం, అమ్మవారి స్వామివారి తీర్థప్రసాదులు స్వీకరించారు.

## వలస కూలీలకు బ్లాంకెట్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** కాంగ్రెస్ యువ నేత డాక్టర్ చిరంజీవి సహకారంతో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం బ్లాంకెట్లను పంపిణీ చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో బ్లాంకెట్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధరావత్ విమల ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వారు పాల్గొన్నారు. విమల మాట్లాడుతూ రాజస్థాన్ గుజరాత్ మహారాష్ట్రల నుంచి వచ్చిన వలస కూలీలు రోడ్డు పక్కన గుడిసెలు వేసుకొని బ్రతుకుతెరువు కోసం గడ్డపారలు, కత్తులు, కత్తిపీటలు, వివిధ సామాగ్రిని తయారు చేసుకుని అమ్ముకుంటున్నారు. చలితో వణికిపోతున్న విమల హృదయం చలించి వెంటనే తమ కుమారుడు చిరంజీవితో చెప్పగానే ఆయన చలించారు. వెంటనే స్పందించి సుమారు 30బెడ్ షట్లకు పైగా ఆయా కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ డియో శంకర్, కాంగ్రెస్ యువనేత ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు విశ్వనాథ్, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి వాఖ్యలను ఖండిస్తున్నాం



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడిన అనుచిత వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, వాటిని ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మాజీ టీపీసీసీ సభ్యుడు గంగారపు అమృత రావు, కాంగ్రెస్ నాయకులు శోల్లేటి కృష్ణారెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ టీపీసీసీ సభ్యులు గంగారపు అమృత రావు, కాంగ్రెస్ నాయకులు శోల్లేటి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ కడియం శ్రీహరి తన పెద్దరికానికి తను మాట్లాడిన మాటలు సరికాదని, రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వాన్ని కొన్ని నెలలలో పడిపోతుందని, తిరిగి అధికారాన్ని మళ్లీ మేమే చేపడుతామన్న మాటలు తన హొదాకు తగ్గ మాటలు కావన్నారు. ఈ మాటలను తన సిన్సియారిటీకి సీనియారిటీకి వదిలేస్తున్నామంటూ ఎద్దేవా చేశారు. శ్రీహరికి ప్రజలలో ఒక మంచి పేరు ఉందని, ఆ పేరును తనే చెరిపేసుకుంటున్నాడని, ఆకాశం వైపు చూసి ఉమ్మి వేస్తే తిరిగి అది మన మీదనే పడుతుందని విమర్శించారు. నాయకులు రావుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎంతో కొంత ప్రజలలో మంచి పేరు సంపాదించుకున్న కడియం శ్రీహరినేన ఈ మాటలు మాట్లాడేది అని, ఆశ్చర్యపోతున్నానని అన్నారు. ఇంత కుట్రపూరితమైన స్వభావం కడియం శ్రీహరికి ఉండదేమోనని భావిస్తున్నానని, ఇది దురుద్దేశకులకు మాత్రమే ఉంటుందని, ఇది ఆయన నోటి నుండి వచ్చిన మాట కాదని, వేరే ఎక్కడి నుండో వచ్చిన మాటను తన నోటి నుంచి మాట్లాడారని తెలిపారు.

# కేసీఆర్ యశోదా ఆస్పత్రి సీన్‌పై వీడియో

## ఆరోగ్యంపై ఆరా తీసిన ఏపీ సీఎం జగన్

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఎర్రవల్లిలోని తన నివాసంలో గురువారం రాత్రి బాత్ రూంలో కాలు జారిపడటంతో మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు ఎడమకాలి తుంటి ఎముక ఫ్రాక్చర్ అయింది. వెంటనే సోమాజీగూడలోని యశోద ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం వారికి యశోద దవాఖానాలో డాక్టర్లు చికిత్స అందజేస్తున్నారు. సిటీ స్కాన్ చేసిన వైద్యులు ఎడమకాలి తుంటి విరిగిందని, శస్త్రచికిత్స ద్వారా రీప్లేస్ చేయాల్సి వస్తుందని డాక్టర్లు హెల్త్ బులిటిన్ విడుదల చేశారు. కోలుకోవడానికి ఇందుకు 6 నుంచి 8 వారాల సమయం పడుతుందని తెలిపారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని తెలిపారు. యశోద దవాఖానాలో చికిత్స పొందుతున్న కేసీఆర్ వెంట భార్య శోభమ్మ, తనయుడు మాజీ మంత్రి కేటీఆర్, కూతురు కవిత, ఎంపీ సంతోష్ కుమార్, మాజీ మంత్రి హరీష్ రావు తదితర కుటుంబ సభ్యులు ఉన్నారు. వార్త తెలిసిన నేపథ్యంలో పరామర్శించేందుకు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు ఆస్పత్రికి భారీగా తరలివస్తున్నారు. కాగా కేసీఆర్ కు శస్త్ర చికిత్స జరుగుతున్న నేపథ్యంలో డాక్టర్స్ ఎవరిని అనుమతించడం లేదు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం రాత్రి బాత్రూమ్‌లో జారిపడటంతో గాయపడి యశోదాలో చేరారు. ఆయన్ను కుటుంబ సభ్యులు యశోద ఆస్పత్రికి తరలించగా తుంటి ఎముక విరిగిందని.. ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. దీంతో ఆయన్ను ఆపరేషన్ థియేటర్‌కు తరలించారు. ఆపరేషన్‌కు దాదాపు 2 గంటలకు పైగా సమయం పట్టే అవకాశం ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాగా కేసీఆర్‌ను



ఆపరేషన్ థియేటర్‌కు తరలించే ముందు ఆయనను చూసేందుకు భారీగా అభిమానులు యశోద ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై ఏపీ సీఎం జగన్ ఫోన్‌లో పరామర్శించారు. కాలు తుంటి ఎముకకు ఫ్రాక్చర్ కావడంతో శస్త్ర చికిత్స పొందుతున్న కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి జగన్ ఆరా తీశారు. ఈ మేరకు కేసీఆర్ తనయుడు మాజీ మంత్రి కేటీఆర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్ త్వరగా కోలుకోవాలని జగన్ ఆకాంక్షించారు.

# రేపు ఉదయం ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ప్రమాణం

## అక్బర్ ఉంటే ప్రమాణం చేసేది లేదన్న రాజాసింగ్

## పార్టీ ఎమ్మెల్యేలతో భేటీ కానున్న కిషన్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ కొత్త అసెంబ్లీ శనివారం ఉదయం 11గంటలకు తెలంగాణ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీ తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికైన ఎమ్మెల్యేల చేత ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. స్పీకర్ ఎన్నిక వరకూ ప్రొటెం స్పీకర్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. ఉదయం 8:30 గంటలకు రాజ్‌భవన్‌లో ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ప్రమాణం చేయనున్నారు. అసెంబ్లీ వాయిదా తర్వాత అసెంబ్లీ ప్రాంగణం నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీంను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడి నుంచి నిమ్స్‌కు వెళ్లి ఆరోగ్యశ్రీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పది లక్షలతో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం విధితమే. అక్కడి నుంచి నిమ్స్‌కు వెళ్లి ఆరోగ్యశ్రీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఇదిలా ఉంటే అక్బరుద్దీన్ ఉండగా తాము ప్రమాణం చేయమని గోషామహల్ బీజేపీ ఎంపీ రాజాసింగ్ ప్రకటించారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్బరుద్దీన్ ఓవైసీ



ప్రొటెం స్పీకర్‌గా ఉంటే ప్రమాణస్వీకారం చేసేది లేదని తేల్చిచెప్పారు. రజాకార్ల వారుసుల్కైన ఎంఐఎం నేత సమక్షంలో ఓథ్ తీసుకునే ప్రసక్తే లేదని చెబుతున్నారు. 2018లో కూడా ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం ఎమ్మెల్యే ముంతాజ్ ఖాన్ ఉన్నందున ప్రమాణం చేయలేదని, ఈసారి కూడా అదే నిర్ణయం ఉంటుందని రాజాసింగ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన శనివారం బీజేపీఎల్పీ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ జరుగనుంది. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. అలాగే ప్రమాణ స్వీకారంపై రాజాసింగ్ వ్యాఖ్యల నేపథ్యంలో మిగతా 7మంది ఎమ్మెల్యేల అభిప్రాయం తీసుకున్నాక కిషన్‌రెడ్డి విధానపరమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# సీఎం రేవంత్‌ను కలిసిన బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ముఖ్యమంత్రి యంగ్ అండ్ డైనమిక్ ఎనుముల రేవంత్‌రెడ్డిని ప్రమాణస్వీకారం అనంతరం మొదటి రోజు, మొదటి సారి సచివాలయంలో ముఖ్యమంత్రి చాంబర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, గాంధేయ వాది, ఏఐసీసీ సభ్యుడు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు నేరుగా పథకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యం

## ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ హాలులో జిల్లా పరిషత్ గండ్ర జ్యోతి అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయం, ఉద్యానవనం, విద్య, వైద్యఆరోగ్య%శీ%, విద్యుత్తు, మిషన్ భగీరథ త్రాగునీరు తదితర శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని సంబంధిత శాఖల జిల్లా అధికారులు సమావేశంలో వివరించారు.

ఈ సందర్భంగా ఎంపీపీలు, జడ్పీటీసీలు మాట్లాడుతూ వారి వారి మండలాల్లో ముఖ్యంగా అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా పంట నష్టం వాటిల్లిందని, నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 10 వేలు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగుపై రైతులకు 2 వేల,210 ఎకరాలు కాగా 1670 ఎకరాలు ఇప్పటివరకు రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నామని అరటి, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్ నిర్దేశించిన టార్గెట్ మేరకు చర్యలు తీసుకున్నామని ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసరావు వివరించగా ప్రజా ప్రతినిధులు ఆయిల్ ఫామ్స్ సాగు వల్ల రైతులకు ఎంతో మేలు మేలు జరుగుతుందని అన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ వివరిస్తూ ప్రజారోగ్య రక్షణ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా చేపడుతున్న క్రీడా ప్రాంగణాలు ,పల్లె ప్రగతి ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు అందుతున్న వేతనాలు సోషల్ ఆడిట్ సంబంధించిన సమాచారాన్ని ఆ శాఖ అధికారుల ద్వారా విన్న అనంతరం సభ్యులు మాట్లాడుతూ వైఫల్యాలను గుర్తించి ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత నివ్వాలని ఈ సమావేశంలో చెప్పారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు పరచాలని కోరుకుంటూ గత నెలలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా అభివృద్ధి పథకాలపై నోట్స్ తయారు చేసుకుని ప్రజా ప్రతినిధులకు అందించి సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుటకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఉదయం 11 గంటలకు ప్రారంభించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం 1.05 నిమిషాలకు ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, వరంగల్, హనుమకొండ జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, వివిధ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# యానిమల్ సినిమాపై ప్రశంసల జల్లు

బాలీవుడ్ నటుడు రణబీర్ కపూర్ హీరోగా నటించిన 'యానిమల్' మూవీ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తుంది. మొదటిరోజు నుంచే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్‌ను పరుగులు పెట్టిస్తుంది. మొదటిరోజు ఈ సినిమా తాజాగా ఈ చిత్రం రూ.563 కోట్లతో దూసుకుపోతుంది. ఇక ఇప్పటికే ఈ సినిమా చూసిన పలువురు సినీ ప్రముఖులు యానిమల్‌పై రివ్యూలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా చూసిన టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చిత్ర యునిట్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. యానిమల్ సినిమా జస్ట్ మైండ్ బ్లోయింగ్ అని.. ఆ సినిమాటిక్ బ్రిలియన్స్ పిచ్చెక్కించిందని ట్విట్టర్ వేదికగా తెలిపాడు. రణబీర్ కపూర్ ఇండియన్ సినిమా ఎక్స్ పీరియన్స్‌ను వేరే లెవల్ కు తీసుకువెళ్లావు. చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. మీ మ్యాజిక్‌తో నా నోట మాటలు రావడం లేదు. రష్మిక, బ్రిలియంట్ గా నటించావ్ ఇప్పటి దాకా నీ బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇది, ఇంకా ఇలాంటివి మరెన్నో చేయబోతున్నావని అర్థం అవుతోంది. బాబీ డియోల్ మీ నటన మమ్మల్ని సైలెంట్ చేసింది, మీ టెరిఫిక్ నటనకు నా రెస్పెక్ట్. యంగ్ హీరోయిన్ తృప్తి గుండెలను బ్రేక్ చేస్తోంది, ఇంకా చేస్తుందని భావిస్తున్నాను. మిగతా అందరు నటీనటులు, టెక్నీషియన్లు కూడా సినిమాను మరో లెవల్‌కి తీసుకు వెళ్లారు, వాళ్లందరికీ కంగ్రాట్స్. సందీప్ రెడ్డి వంగా జస్ట్ మైండ్ బ్లోయింగ్. మీరు అన్ని సినిమా పరిమితులను అధిగమించారు, మీరు మరోసారి మా అందరినీ గర్వపడేలా చేశారు. మీ సినిమాలు ఇప్పుడు మరియు భవిష్యత్తులో భారతీయ సినిమా ముఖచిత్రాన్ని ఎలా మార్చబోతున్నాయో నేను స్పష్టంగా చూడగలనని అల్లు అర్జున్ రాసుకొచ్చాడు. కాగా ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.





# ఆ ఒక్క డైలాగ్‌కు పడిపోయా

ఈ ఏడాది ఫిబ్రవరిలో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను వివాహమాడింది అగ్ర కథానాయిక కియారా అద్వాణీ. 'షేర్షా' చిత్రంలో వీరిద్దరూ కలిసి నటించారు. అక్కడే ఈ జంట మధ్య ప్రేమ చిగురించింది. అనంతరం వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ నేపథ్యంలో ఇటీవల 'కాఫీ విత్ కరణ్' షోలో పాల్గొన్న కియారా అద్వాణీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. భర్త సిద్ధార్థ్ మల్హోత్రా తనకు లవ్ ప్రపోజ్ చేసిన క్షణాలను గుర్తుచేసుకుంది. ఆమె మాట్లాడుతూ 'సిద్ధార్థ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓసారి రోమ్ టూర్‌కు వెళ్లాను. అక్కడ ఓ రోజు క్యాండిల్ లైట్ డిన్నర్ చేసిన తర్వాత రోమ్ వీధుల్లో సరదాగా నడుచుకుంటూ వెళ్తున్నాం. అప్పుడు ఓ వ్యక్తి మా దగ్గరకు వచ్చి వయోలిన్ ప్లే చేస్తూ పాట వినిపించాడు. వెంటనే సిద్ధార్థ్ మోకాళ్లపై కూర్చొని 'షేర్షా' సినిమాలోని 'ఢిల్లీ కా సీదా సాదా లుండా హూ' (ఢిల్లీకి చెందిన ఓ సాధారణ అబ్బాయిని) అనే డైలాగ్ చెప్పి లవ్ ప్రపోజ్ చేశాడు. ఏదో తెలియని ఆనందంలో వెంటనే ప్రేమకు అంగీకారం తెలియజేశా. మా స్నేహితుడొకరు ఈ సంఘటనను వీడియో తీశారు. నా జీవితంలో చిరకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకమది' అంటూ ఆనందం వ్యక్తం చేసింది.



# ఆ సన్నివేశం.. చాలా సులువుగా చేసేసా

త్రిప్తి డిమ్రి పేరు ఇప్పుడు ప్రతి దగ్గరా మారుమోగుతోంది. ఆమె అగ్ర నటి అని కాదు, లేదా ఆమె కథానాయకురాలిగా చేసిన సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర పెద్ద విజయం సాధించింది అని కాదు. ఆమె 'యానిమల్' సినిమాలో చేసిన ఒక బోల్డ్ సన్నివేశంతో ఆమె పేరు మారుమోగిపోతోంది. ఈ సినిమాలో రెండో సగంలో రణబీర్ కపూర్ తో త్రిప్తి డిమ్రి కనిపిస్తుంది. ఒక సన్నివేశంలో రణబీర్ తో పాటు త్రిప్తి నగ్నంగా కనిపిస్తారు. ఈ సన్నివేశం చెయ్యడానికి చాలా ధైర్యం ఉండాలి, అలాగే ఇది ఒక బోల్డ్ సన్నివేశం. దీని గురించి త్రిప్తి మాట్లాడుతున్నారు. ఈ సినిమా రంగంలోకి రావటానికి, నటిని అవడానికి ఎవరూ నన్ను ఫోర్స్ చెయ్యలేదు. నాకిష్టమై నేను వచ్చాను. నటనలోకి దృష్టి పెట్టాక, నేను అన్ని రకాల పాత్రలను పోషించాలని అనుకున్నాను. నా పాత్ర కథకి ఎంత అవసరమో అంత చెయ్యడానికి కూడా నేను సిద్ధం అయ్యాను," అని చెప్పుకొచ్చింది. ఈ 'యానిమల్' సినిమా గురించి మాట్లాడుతూ, ముందుగా దర్శకుడు సందీప్ వంగా ఆ సన్నివేశం గురించి చెప్పారు, అలాగే కథ కూడా నేరేట్ చేశారు. నేను అలా చెయ్యడం కథకి చాలా అవసరం అనుకున్నాను, అందుకే చేసాను. షూటింగ్ చేసేటప్పుడు కేవలం నలుగురం మాత్రమే ఆ గదిలో వున్నాము అని చెప్పింది త్రిప్తి. "నేను, రణబీర్ కపూర్, దర్శకుడు సందీప్, సినిమాటోగ్రఫర్ మేము నలుగురమే ఆ గదిలో వుండి ఈ సన్నివేశం చేసాము. ప్రతి ఐదు నిముషాలకి దర్శకుడు సందీప్ నన్ను 'అర్ యు ఒకే' అని అడుగుతూనే వున్నారు. ఇంతకు ముందు సినిమా 'బుల్ బుల్' లో రేప్ సన్నివేశంలో చెయ్యడం కష్టం అయింది, కానీ ఈ 'యానిమల్' లో ఇంటిమేట్ సన్నివేశం చెయ్యడం చాలా సులువుగా చేసేసా అని చెప్పింది త్రిప్తి.

# రామ్‌చరణ్‌ను కలిసిన నెట్‌ఫ్లిక్స్ కో సిఇఓ

టాలీవుడ్ దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే ఈ చిత్రం ఆస్కార్ స్థాయిలో వెలుగులు విరజిమ్మిన నేపథ్యంలో టాలీవుడ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఫేమ్ అంతర్జాతీయ స్థాయికి చేరింది. హాలీవుడ్ నుంచి కూడా రామ్ చరణ్‌కి ఆఫర్స్ వెల్లువలాగ వస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా నెట్‌ఫ్లిక్స్ కో- సీఈవో టెడ్ సరాండొస్ గురువారం హైదరాబాద్‌లో అడుగుపెట్టి నేరుగా టాలీవుడ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నివాసానికి విచ్చేశారు. ఇక ఈ భేటీలో రామ్ చరణ్‌తో పాటు మెగాస్టార్ చిరంజీవి, సాయిధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్ నిర్మాత శోభు యార్లగడ్డ తదితరులు ఉన్నారు. వీరందరితో టెడ్ సరదాగా కాసేపు ముచ్చటించారు. అనంతరం భారత్‌లో తమ తదుపరి ప్రణాళికల గురించి, వ్యాపార విస్తరణ, సినిమాలు తదితర అంశాలపై చర్చించారు. ఇక ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు.. ఈ భేటీ క్యాజువల్‌గా జరిగిందా.. ఏదైనా ప్రాజెక్టు కోసం జరిగిందా అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.






# ఎన్నికలు విజయవంతం చేశాం

## హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్
## ఎలక్షన్ సక్సెస్ మీట్‌లో ప్రశంసలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది ఎంతో కష్టపడి పని చేశారని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో ముమ్ముందు రానున్న ఎన్నికలను కూడా విజయవంతం చేసేందుకు సమన్వయంతో అధికారులు, సిబ్బంది పని చేయాలని కోరారు. ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంపై శుక్రవారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో ఎలక్షన్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పరిధిలోని రెండు నియోజకవర్గాలు పరకాల, వరంగల్ పశ్చిమలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారులు శ్రీనివాస్, రమేష్ ఎంతో కృషి చేశారని, వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించిన పోలీసు శాఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముమ్ముందు కూడా ఈ విధంగానే అన్ని శాఖలు సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు రాకుండా విధులు నిర్వర్తించి ఎన్నికల విజయవంతానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా కృషి చేసిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ముఖ్య పాత్ర పోషించారన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ కీలక పాత్రను పోషించారన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఎక్కడ కూడా లోటుపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించడంలో వివిధ విభాగాల సమన్వయం ఎంతో ఉందన్నారు. సమష్టి కృషితోనే జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏ చిన్న సమస్య తలెత్తకుండా విజయవంతంగా పూర్తి చేసుకున్నామన్నారు. మిగతా జిల్లాల కంటే హనుమకొండ జిల్లాలో ఏ చిన్న పొరపాటు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఇదేవిధంగా విజయవంతంగా పూర్తిచేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. పోలీసు, రెవెన్యూ, ఇతర విభాగాల అధికారులు సిబ్బంది కష్టపడి పనిచేసి ఎన్నికల విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారులైన రెవెన్యూ డివిజనల్ అధికారులు శ్రీనివాస్, రమేష్, అదేవిధంగా ఏఆర్ ఓలు, సెక్టోరియల్, నోడల్ అధికారులు ఎన్నికల కోడ్ మొదలుకొని, ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తయ్యే వరకు ఎన్నికల విధి నిర్వహణలో వారికి అప్పగించిన బాధ్యతలు, అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ భారీ, డీఆర్డీఓ పీడీ శ్రీనివాస్ కుమార్, హనుమకొండ ఏసీపీ కిరణ్ కుమార్, డీఈవో అబ్దుల్ హై, స్వీప్ నోడల్ అధికారి హరి ప్రసాద్, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ బకాయిలు రూ.85 వేల కోట్లు

## సీఎం సమీక్షలో అధికారుల వెల్లడి
## పిలిచినా హాజరుకాని ప్రభాకర్ రావు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా.. ధనిక రాష్ట్రంలో విద్యుత్ శాఖ బకాయిలు రూ. 85 వేల కోట్లు ఉన్నట్లు తేలింది. విద్యుత్ శాఖపై శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన ప్రత్యేక సమీక్షలో అధికారులు ఈ విషయం వెల్లడించారు. సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశానికి సీఎండీ ప్రభాకర్ రావు గైర్హాజరయ్యారు. ఈ నెల 3న ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ పదవికి ప్రభాకర్ రావు రాజీనామా చేశారు. రాజీనామా చేసినా రివ్యూకు హాజరుకావాలని సీఎం రేవంత్ ఆదేశించారు. స్వయంగా సీఎం రేవంత్ ఆహ్వానించినప్పటికీ సీఎండీ ప్రభాకర్‌రావు సమావేశానికి హాజరుకాని పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ శాఖ అంశంలో గురువారం సీఎం సీరియస్ అయిన విషయం తెలిసిందే. విద్యుత్ శాఖలో రూ. 85 వేల కోట్ల నష్టం వచ్చిందని అధికారులు చెప్పారు. సీఎండీ ప్రభాకర రావును సవిరీక్షకు రప్పించాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ శుక్రవరాం జరిగిన విద్యుత్ శాఖ ప్రత్యేక సమీక్షకు సీఎండీ ప్రభాకర్ రావు గైర్హాజరవడం చర్చనీయాంశంగా మారింది. అయితే విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరు కావాలంటూ తనను ఎవరూ పిలవలేదని ట్రాన్స్ కో, జెన్కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు స్పష్టం చేశారు. తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. కరెంటు లెక్కల్లో అవకతవకలు జరిగాయనీ, అవి తేలేవరకూ సిఎండీ దేవులపల్లి రాజీనామాను ఆమోదించవద్దనీ ముఖ్యమంత్రి ఆదేశించినట్లుగా వార్తలు వచ్చాయి. అలాగే విద్యుత్ శాఖపై జరిగే సమీక్ష సమావేశానికి ఆయనను పిలవాలని సిఎం అధికారులను ఆదేశించారని కూడా తెలిసింది. అయితే తనకు ఎలాంటి సమాచారం లేదని, ముఖ్యమంత్రి పిలిస్తే వెళ్లకుండా ఎందుకుంటానని దేవులపల్లి అన్నారు.

# కేటీఆర్, కవితలకు కౌంట్‌డౌన్

## మరో లేఖ విడుదల చేసిన సుఖేశ్

**వరంగల్ వాయిస్, ఢిల్లీ :** మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితకు కౌంట్ డౌన్ ప్రారంభమైందని రూ. 200 కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సుఖేష్ చంద్రశేఖర్ మండోలి జైలు నుంచి మరో సంచలన లేఖను విడుదల చేశారు. కవిత, కేటీఆర్ అవినీతి బయటపడుతుందని, వీరిద్దరూ త్వరలో జైలు క్లబ్‌లో చేరుతారన్నారు. సుఖేష్ తన లేఖలో.. 'డియర్ కేటీఆర్ బ్రదర్, కె.కవితక్క.. అసెంబ్లీ ఎన్నికల్లో వీరు సాధించిన ఫలితాలకు అభినందనలు.. విరీ అబద్ధాలు, అత్యాశలు, అవినీతి తెలుగు ప్రజలకు అర్థమైనట్లే.. మీ అహంకారం కూడా అంతమవుతుందని కొన్ని నెలల క్రితం నేను చెప్పిన విషయం గుర్తుండే ఉంటుంది.. విరీ గురించి తెలుసుకున్న ప్రజలు విరీకు ఈ విధమైన తీర్పు ఇచ్చారు.. వీరు నన్ను మోసగాడు అన్నారు.. కానీ ఇవాళే వీరే మోసగాళ్లలా మిగిలిపోయారు.. ఇప్పుడు విరీకు, నాకు అట్టే తేడా ఏవిరీ లేదు.. వీరు అవినీతిపరులు కాదని నిరూపించుకునేందుకు సిద్ధమవ్వండి.. త్వరలోనే వీరు కూడా జ్కెలు క్లబ్‌లో చేరుతారు.. త్వరలోనే వీరంతా అమెరికాకు పయనమవుతారని భావిస్తున్నా.. వీరికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది.. ఈ దేశంలో చట్టం, సామాన్యుడి కంటే ఎవరూ శక్తివంతులు కాదు.. ఫలితాల రోజు ఎక్స్‌లో తుపాకీ పట్టుకుని 3.0 అని విరీరు పెట్టిన పోస్ట్ చూశాను.. వీరికి చెప్పిన 3.0 జైలు జీవితం త్వరలోనే ప్రారంభమవుతుంది.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ అన్నకు అభినందనలు' అంటూ సుఖేష్ తన లేఖలో పేర్కొన్నారు.

# రేపటి నుంచి మహిళల ఉచిత ప్రయాణం

## పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ సర్వీసుల్లోనే అవకాశం
## మార్గదర్శకాలు జారీ చేసిన ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం 1.30 గంటల నుంచి ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్‌ఆర్టీసీ) ప్రకటించింది. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్ సర్వీసుల్లోనే ఉచిత ప్రయాణం వర్తిస్తుందని వెల్లడించింది. హైదరాబాద్ లో నడిచే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ ల్లోనూ ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మహిళలతో పాటు బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్ లు కూడా ఉచితంగా ప్రయాణించవచ్చని పేర్కొంది. దీనిపై శుక్రవారం హైదరాబాద్ లోని బస్ భవన్ లో ఉన్నతాధికారులతో కలిసి టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. మహిళలకు ఉచిత ప్రయాణ మార్గదర్శకాలను వివరించారు. హైదరాబాద్ లోని అసెంబ్లీ ప్రాంగణంలో శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సీఎం ప్రారంభించగానే శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్ ప్రయాణం మహిళలకు అందుబాటులోకి వస్తుందన్నారు. ఇందుకు టీఎస్‌ఆర్టీసీ పూర్తిస్థాయిలో సన్నద్ధమైందని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే దాదాపు 40 వేల మంది డ్రైవర్లు, కండక్టర్లతో శుక్రవారం ఉదయం, మధ్యాహ్నం రెండు సార్లు వర్చువల్ గా సమావేశాలు నిర్వహించినట్లు ప్రకటించారు. ఉచిత బస్సు ప్రయాణ మార్గదర్శకాలను వారికి వివరించామని సజ్జనర్ వెల్లడించారు. ఉచిత ప్రయాణంతో బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశమున్నందున, బస్ స్టేషన్ల నిర్వహణపై దృష్టి సారించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఉచిత ప్రయాణం అమలులో ప్రతి సిబ్బంది క్రమశిక్షణతో వ్యవహరించాలని, ఓపిక, సహనంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. గత రెండేళ్లుగా సిబ్బంది ప్రవర్తనలో మార్పు వచ్చిందని, దాని వల్లే సంస్థ రెవెన్యూ పెరిగిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ టీఎస్‌ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో టీఎస్‌ఆర్టీసీ సీఓఓ డాక్టర్ వి.రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, పురుషోత్తం, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, సీఎంఈ రఘునాథరావు, సీటీఎం జీవన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### మార్గదర్శకాలివే..!

1.పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వర్తింపు.
2.తెలంగాణ రాష్ట్ర నివాసిత మహిళలకే ఉచిత ప్రయాణం వర్తింపు.
3.స్థానికత ధృవీకరణ కోసం గుర్తింపు కార్డులను ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించాలి.
4.కిలోమీటర్ల ప్రయాణ పరిధి విషయంలో ఎలాంటి పరిమితుల్లేవు.
5.ప్రయాణించే ప్రతి మహిళకు జీరో టికెట్ మంజూరు చేయబడుతుంది.
6.అంతర్రాష్ట్ర సర్వీసులకు తెలంగాణ పరిధిలో మాత్రమే ఉచిత ప్రయాణం వర్తింపు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com